# మనుష్యుడు ``కాదు'' అన్నప్పుడు దేవుడు ``అవును'' అని అంటారు

## (5:12-42)

కొన్ని సంవత్సరాలుగా కొన్ని ప్రభుత్వాలు క్రైస్తవ్యాన్ని నాశనం చేయడానికి పూనుకున్నాయి. క్రైస్తవ్యంయొక్క ఆరంభదినాల్లో, రోమా సామ్రాజ్యశక్తి సంఘానికి విరుద్ధంగా లేచింది. ఆధునిక చరిత్రలో, క్రైస్తవ్యం యొక్క ప్రభావాన్ని తటస్థంగా నిలపాలని కమ్యూనిజం కృషిచేసింది. ఈ సంస్థలోని నాయకులు గుర్తించవలసిన విషయమేమంటే- అటు క్రీస్తు ప్రభువుగాని, యిటు అపొస్తలులు గాని- విప్లవకారులు కారు.[1]

పాశ్చాత్యదేశాల్లో, అందులో ప్రధానంగా సంయుక్త రాష్ట్రాల్లో క్రైస్తవ్యాన్ని ప్రజా పరిపాలనగా భావిస్తారు. కాని క్రీస్తు ప్రభువు ఏ ప్రభుత్వంమీద కూడా తన ఆమోద ముద్రను వేయలేదు. అణచబడే పరిస్థితులకంటే, స్వతంత్రంగా ఉన్న దేశాల్లో మతాన్ని అనుసరించడం సులభంగా ఉంటుంది. కాని, ఏ ప్రభుత్వాధికారంలోనైనా క్రైస్తవులు మంచి పౌరులుగా ఉండవచ్చునని క్రొత్తనిబంధన బోధిస్తుంది. లోకాన్ని రోము తన యినుప పిడికిలిలో పెట్టుకొని యుండగను, క్రూర నియంతయైన నీరో సింహాసనాసీనుడైయుండగను, పౌలు యిలా వ్రాశాడు.

> ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదిరించువారు తమ మీదికి తామే శిక్షతెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డకార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయపడక ఉండగోరితివా, మేలు చేయుము, అప్పుడు వారిచేత మెప్పుపొందుదువు. నీవు చెడ్డది చేసినయెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువానిమీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతీకారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహభయమునుబట్టి మాత్రము కాక మనస్సాక్షినిబట్టియు లోబడియుండుట ఆవశ్యకము ( రోమా 13:1-5).

ఆ ప్రతిపాదమునను మరోసారి గుర్తించు ''ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవునివలననే నియమింప బడియున్నవి.'' అంటే, ప్రతి ప్రభుత్వం దేవుని అనుమతిపొంది, ఆయన ఆజ్ఞలనే పాలిస్తుందని దాని భావంకాదు.[2] దాని అర్థం ఏమంటే - పౌర ప్రభుత్వాలు అనే భావనను మానవులకొరకు ఎప్పుడో దేవుడే ప్రవేశపెట్టారు. పౌర ప్రభుత్వాలు లేకపోతే, అరాచకం, అక్రమం ఏలుబడి చేస్తూ ఉంటాయి. మినహాయింపులు ఉంటాయనుకో. కాని సాధారణంగా (అన్యాయంగా ఉండే) ప్రభుత్వాలు సహితం - చట్టాన్ని అనుసరించే వారిని మెచ్చుకొనడం, చట్టాన్ని వ్యతిరేకించిన వారిని శిక్షించడం జరుగుతూ ఉంటుంది.

ప్రభుత్వంపట్ల మనకున్న బాధ్యతను క్లుప్తీకరించి-చెల్లించు, ప్రార్థించు, విధేయత చూపించు- అనే మాటల్లో తెలుపవచ్చు: 1. మనం మన పన్నులు చెల్లించాలి. ప్రభువైన యేసు దీనిని మత్తయి 22:17-21లో తేటపరచారు. దీన్ని పౌలు రోమా 13:6-7లో తిరిగి నొక్కి చెప్పాడు.[3] 2. మనం ప్రభుత్వ అధికారులకొరకు ప్రార్థించవలసియుంది (1తిమోతి 2:1-2). 3. దేశపు చట్టాలకు మనం విధేయత చూపాలి. పైగా పౌలు ఉపదేశంతోపాటు, పేతురు యిలా వ్రాశాడు, ''మనుష్యులు నియమించు ప్రతి కట్టడకు ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి. రాజు అందరికి అధిపతియనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును, సన్మార్గులకు మెప్పు కలుగుట కును రాజువలన పంపబడినవారనియు వారికి లోబడియుండుడి ... (ఇది) దేవుని చిత్తము'' (1పేతురు 2:13-15). నిజమైన విధేయత గౌరవంతో కూడినదని పేతురు అంటూ, ''రాజును సన్మానించుడి'' అని తెలిపాడు (1పేతురు 2:17). కొన్ని తర్జుమాల్లో ''సన్మానం'' అనేది ''గౌరవం'' అని ఉంది.[4] ప్రభుత్వ నాయకుడు నా గౌరవానికి పాత్రుడు కానట్టయితే ఏమి చేయాలి? అని ఎవరైనా తమ వ్యతిరేకతను తెలియజేస్తారేమో. పేతురు మాట్లాడుతున్న ''రాజు'' నీరో అని గుర్తుంచుకో. ఒకవేళ వ్యక్తిని నీవు గౌరవించనట్లయితే, అతని స్థానాన్ని గౌరవించు!

మన ప్రస్తుతపు పఠనకు-క్రొత్తనిబంధనయొక్క ఈ ప్రాథమిక ఉపదేశపు పూర్వగాథ అవసరమైయుంది. ఈ పాఠంలో మనం కొన్ని ప్రశ్నలను పరీక్షించ బోతున్నాం: దేశంయొక్క చట్టానికి లోబడకుండ ఉండే సమయం ఎప్పుడైనా వస్తుందా? అధికారంలో ఉన్నవారికి అప్పుడప్పుడు లోబడకూడని పరిస్థితులు ఏర్ప డితే, తక్కిన సమయాల్లో మనం ఎలా మసలుకోవాలి? మన లేఖన భాగానికి (5:12-42) తిప్పకముందు ఈ ఆలోచనలను నీ మనస్సులో ఉంచుకో.

కుంటి భిక్షగానిని పేతురు, యోహానులు స్వస్థపరచినప్పుడు, -''మీరు యేసు నామమునుబట్టి యెంత మాత్రమును మాటలాడకూడదు, బోధింపనుకూడదని'' సభవారు వారి కాజ్ఞాపించినప్పుడు (4:18), దేవుని మాట వినుటకంటె మీ మాట

వినుట దేవునికి న్యాయమా? అని అపొస్తలులు వారి నడిగారు (19 వ.). ఆ మీదట ''వారు ధైర్యముగా దేవుని వాక్యము బోధించిరి''అని వ్రాయబడియుంది (31 వ.). ఈ పాఠానికి ప్రారంభంగా...

> ప్రజలమధ్య అనేకమైన సూచక క్రియలును మహత్కార్యములును అపొస్తలులచేత చేయబడుచుండెను. మరియు వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటపములో ప్రకటించుచు, బోధించుచునుండిరి ... పురుషులును స్త్రీలును అనేకులు మరి యెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి (5:12-14).

మొట్టమొదట పేతురు యోహానులకు దేనినిబట్టి ఉపద్రవం కలిగిందో, తిరిగి దానినే అపొస్తలులు చేయమొదలు పెట్టారన్నమాట!

## అభిమానం లేక ప్రఖ్యాతి (5:15-16)

15, 16 వచనాల్లో అపొస్తలులయొక్క ప్రఖ్యాతి (కీర్తి), వారి శక్తి సూచింప బడింది:

> అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవనిమీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను పరుపులమీదను వారిని ఉంచిరి. మరియు యెరూషలేము చుట్టునుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మలచేత పీడింపబడినవారిని మోసికొని కూడివచ్చిరి. వారందరు స్వస్థతపొందిరి.

అపొస్తలులయొక్క కీర్తి వ్యాపించింది. ప్రజలు రోగులను, అపవిత్రాత్మలచేత బాధింపబడిన తమవారిని అపొస్తలుల యొద్దకు తెస్తూ ఉన్నారు.[6] అపొస్తలులను, ఆదిక్రైస్తవులును కూడియున్న చోటు పట్టనంత గుంపు చేరినందున, జనులు వీధులలో బారులుతీరి నిలిచారు. పేతురు[7] ఆ మార్గాన నడిచివచ్చేటప్పుడు అతని నీడయైనా[8] రోగులమీద పడాలని వారుకోరుకున్నారు (15 వ.). పేతురుయొక్క నీడ ఎవరికైనా సహాయం చేసిందో లేదో నేనెరుగనుకాని, ఒక సందర్భంలో మాత్రం ప్రభువైన యేసుయొక్క వస్త్రపుచెంగు సహాయపడినట్లు నాకు తెలుసు (మత్తయి 9:20-22; 14:36). మరో సందర్భంలో పౌలుచేతికి తగిలిన గుడ్డలు కొందరిని బాగుచేయడానికి ఉపయోగించబడినట్లు వ్రాయబడింది (అపొ.19:11-12). ఏది ఎలా జరిగినా, మొత్తానికి - రోగులును, అపవిత్రాత్మలచేత బాధింపబడిన వారును పేతురు (అపొస్తలుల)చేత స్వస్థపరచబడ్డారు. అయితే, ఈ దినాల్లో స్వస్థత కూటాలు అయిపోయిన తరువాత, వికలాంగులు - ''నీకు తగినంత విశ్వాసంలేదు'' - అనే పలుకులు తమ చెవులలో గింగురుమంటూ ఉండగా, హృదయ పరితాపంతో వెళ్లిపోవ డం మానక తటస్థించుతునే ఉంది. క్రొత్త నిబంధన కాలానికి యిది చాలా భిన్నమైనది. ప్రభువైన యేసుగాని, అపొస్తలులుగాని స్వస్థపరచే వరంయొక్క శక్తిని ప్రయోగించి నప్పుడు, వారు ప్రతి ఒక్కరిని బాగుచేశారు. ఏ ఒక్క దానిలో సహితం వారు తప్పి

పోలేదు.

ప్రతి అద్భుతం ''యేసు నామమున'' చేయబడిందే (3:6, 16; 4:10). ఆకాశం క్రింద యియ్యబడిన ఎవరి నామాన జనులు రక్షింపబడగలరో, ఆ నామానే ప్రతి ప్రసంగం చేయబడింది (4:12). అపొస్తలుల కీర్తియొక్క వ్యాప్తి, (సన్ హెడ్రిన్) సభవారి శాసనానికి అపొస్తలుల సాహసపు అవిధేయత- తిరిగి వారిని సభయెదుటికి నడిపించడానికి-కేవలం కొద్ది కాలవ్యవధిని మాత్రమే తీసికొన్నాయి.

## చెరసాల (5:17-18)

''ప్రధానయాజకుడును[9] అతనితోకూడ ఉన్నవారందరును, అనగా సద్దూకయ్యుల తెగ[10]వారు లేచి మత్సరముతో[11] నిండుకొని అపొస్తలులను బలత్కారముగా పట్టుకొని పట్టణపు చెరసాలలో[12] ఉంచిరి'' (17-18 వచనాలు). ఈసారి పేతురు యోహానులు మాత్రమే కాదు, అపొస్తలులందరు చెరసాలలో వేయబడ్డారు. "Put them in public jail'' అనే మాటలకు - వారు బహిరంగమైన బంధకాల్లో ఉంచబడ్డారని (అర్థమట). బహిరంగంగా అపొస్తలులను బంధించడంవలనను నేరస్థులైనట్టు వారిని చెరసాలలో వేయడం వలనను వారిని అవమానపరచడానికి ప్రధానయాజకుడును, వాని సంబంధులును ప్రయత్నించారు.

## ప్రకటన (5:19-21a)

దేవునికి వేరే ఏర్పాట్లున్నాయి. ''అయితే ప్రభువు దూత[13] రాత్రివేళ ఆ చెరసాల తలుపులు తీసి వారిని వెలుపలికి తీసికొని''వచ్చాడు (19 వ.). ద్వారపాలకులకు తెలియకుండ ఈ కార్యం ఎలా జరిగిందో మనకు చెప్పబడలేదు. 12వ అధ్యాయంలో - పేతురు విడుదల వంటిదే యిదికూడా అయ్యుండవచ్చు.

దేవుని దూత వారి వ్యక్తిగత క్షేమంకొరకు వారిని విడిపించలేదు, కాని రక్షణ వర్తమానంయొక్క ప్రకటన కొనసాగేలా అభయ మివ్వడానికి వారిని విడిపించాడు. వారిని వెలుపలికి తెచ్చి-''మీరు వెళ్లి దేవాలయములో నిలువబడి ఈ జీవమును గూర్చిన మాటలన్నియు ప్రజలతో చెప్పుడని వారితో అనెను'' (19b-20వ).[14] ''ఈ జీవమును గూర్చిన మాటలన్నియు'' అంటే, ఆత్మసంబంధమైన జీవితానికి ఆధార భూతుడైన యేసుక్రీస్తును గూర్చియు, క్రీస్తునందు మనకున్న జీవమును గూర్చియు మాట్లాడమని సూచించిన భావమది (యోహాను 1:4; 6:68; 14:6).

దరిదాపు తెల్లవారు జామున అపొస్తలులు చెరసాలలోనుండి విడిపింపబడ్డారు. క్రిక్కిరిసియున్న యెరూషలేము చెరసాలలో, నిద్రలేనిరాత్రి నేను గడిపియుంటే, - నాకు మంచి వేడినీటి స్నానం, మార్చుకొనడానికి దుస్తులు, పోయిన నిద్రపొందడానికి నెమ్మదియైన విశ్రమ స్థానం- కావలసియుంటుంది. అయితే,

అపొస్తలులు ప్రభువు యొక్క ఆజ్ఞను పొందారు. పట్టణంలోని గొప్ప అపాయకరమైన స్థలానికి వెళ్లి, గొప్ప ఆపదలో చిక్కుబడే పనివారు చేయవలసియుంది! ''వారా మాటవిని, తెల్లవారగనే దేవాలయము లోనికి వెళ్లి బోధించుచుండిరి'' (21వ.).

## అధిక భయం (5:21b-25)

అపొస్తలులు దేవాలయానికి వెళ్లినప్పుడు, ప్రధాన యాజకుడును, అతని పరివారంతో యుద్ధాలోచన కొరకు కూడబోతున్నారు. ఈ పరిస్థితి కొంచెం తమాషాగా కన్పిస్తుంది. యేసునుగూర్చి ప్రకటనను అంత మొందించడానికి వారు నిర్ణయించబోతుండగా, వారిచే బంధింపబడిన మనుష్యులు- కొన్ని వందల అడుగుల దూరంలో యేసునుగూర్చి ప్రసంగిస్తున్నారు!

''ప్రధానయాజకుడును అతనితోకూడ నున్నవారును వచ్చి, మహా సభవారిని[15] ఇశ్రాయేలీయుల పెద్దలనందరిని పిలువనంపించి- వారిని తోడుకొని రండని బంట్రౌతులను చెరసాలకు పంపిరి'' (21b వ.). పాలస్తీనా అంతటిలో బహు శక్తివంతమైన సంస్థ బహుగా కలవరపడింది.

> బంట్రౌతులు[16] అక్కడికి వెళ్లినప్పుడు వారు చెరసాలలో కనబడనందున తిరిగివచ్చి - చెరసాల బహు భద్రముగా మూసియుండుటయు, కావలివారు తలుపుల ముందర నిలిచియుండుటయు చూచితిమిగాని తలుపులు తీసినప్పుడు లోపల మాకొకడైనను కనబడలేదని వారికి తెలిపిరి (22-23వచ.).

అప్పుడు వారిలో ఒకనివైపు ఒకడు చూచుకొంటు, ఏమి జరుగుతుందో తెలియక ఆశ్చర్యపోతున్న ఆ ముఖాలను చూడడానికి నీవు యిష్టపడేవాడవుకదూ? ''అంతట దేవాలయపు అధిపతియు ప్రధానయాజకులును ఆ మాటలు విని- ఇది యేమవునో అని వారి విషయమై యెటుతోచక యుండిరి'' (24 వ.). వారు అనేక ప్రశ్నలతో సతమతమౌతూ ఉండియుండవచ్చు: ''ఎవరి ఎరుకలేకుండానే తప్పించుకొని పోగలిగిన ఈ మనుష్యులు ఎట్టివారై యుండవచ్చు? వారు ఎలా తప్పించుకు పోయారు?'' (దేవాలయపు అధిపతుల్లో వారిపై దయచూపే వారెవ్వరైనా ఉంటారా? ఒకవేళ సభవారిలో ఎవ్వరైనా ఉన్నారా? వారు యిప్పుడు ఎక్కడున్నారు? అన్నిటికంటె ఎక్కువగా వారు - ''ఇదేమవుతుందోనని'' ఎక్కువగా భయపడ్డారు. అది ఎక్కడ అంతమౌతుందో?

వారు జవాబులు కనుగొనడానికి సతమతమౌతూ ఉండగా, ''ఒకడు వచ్చి ఇదిగో మీరు చెరసాలలో వేయించిన మనుష్యులు దేవాలయములో నిలిచి ప్రజలకు బోధించుచున్నారని'' తెలిపారు (25 వ.). అతని మాటలు వారు నమ్మలేకపోయి ఉండవచ్చు. అపొస్తలులు తప్పించుకొన్నారంటే, ఊరు విడిచి వెళ్లడానికేనని వారు ఊహించియుండవచ్చు. వారు కూడియున్న దానికి (అపొస్తలులు) రాతివేత

దూరంలో ఉండి-ఏమి చేయకూడదని వారాజ్ఞాపింపబడ్డారో, అక్షరాల అదే చేస్తున్నారు!

## మర్యాద (5:26)

దేవాలయపు కావలివారు అపొస్తలులను తిరిగి బంధించేలా సభవారు ఆజ్ఞ జారీచేశారు. ఆ దృశ్యం తిరిగి తమాషాగా ఉంది: ''అధిపతి బంట్రౌతులతో కూడ పోయి, ప్రజలు రాళ్లతో కొట్టుదురేమో అని భయపడి, బలాత్కారము చేయక[17] వారిని తీసికొని వచ్చెను'' (26 వ.). అధిపతి నిర్వీర్యుడైయుంటాడని నేను ఊహిస్తున్నాను. తాను బంధించవలసిన వ్యక్తులు కుంటివానిని నడవనిచ్చారు, దయ్యాలను వెళ్లగొట్టారు! పెద్ద బందోబస్తు ఉన్న చెరసాలలోనుండి ఎవరి ఎరుక లేకుండగనే తప్పించుకొన్నారు. అది చాలదన్నట్లు, ప్రజలు వారిని అభినందిస్తున్నారు. ''నాకు నీ సహాయం కావాలి. మిమ్మును పట్టుకొని రావలసినదిగా జారీచేయబడిన ఆజ్ఞక్రింద నేనున్నాను. మేము అది చేయనట్లయితే, శిక్షింపబడతాం - మేము అలా చేయ ప్రయత్నించినట్లయితే, పరిస్థితులు వేరుగా మారవచ్చు! యధార్థంగా, సలహాలు పొందడానికి నేను సంసిద్ధమే'' - నని అధిపతి పేతురు చెవిలో గుసగుస లాడటాన్ని నేను ఊహించగలను. పేతురు చిరునవ్వుతో, ''సమస్య ఏమిలేదు! మేము మీతో వస్తాం'' అని చెప్పడాన్ని నేను చూస్తున్నాను. అతడు తక్కిన అపొస్తలులకు ఆ వార్త అందించి యుండవచ్చు; వారు ఆయుధధారులైన బంట్రౌతుల వెంట వెళ్లకముందే (యిదియంతా జరిగియుండవచ్చు).

''బలత్కారము చేయక'' అనే మాటలను గుర్తించు. బంట్రౌతులు బలత్కారానికి దిగేలా అపొస్తలులు వారిని ప్రతిఘటించేవారే. వారు తేలికగా కొట్లాటకు, తిరుగుబాటుకు మళ్లియుండవచ్చు. వారొక మాట చెప్పితే రాళ్లకుప్ప క్రింద బంట్రౌ తులు కప్పబడియుండే వారే? అయితే వారు తొందర కలిగించ తలచుకోలేదు. ఎందుకు? ఎందుకంటే - ''దూషింపబడియు బదులు దూషింపక, శ్రమపెట్ట బడియు బెదిరింపక న్యాయముగ తీర్పుతీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొన్న'' వానికి వారు శిష్యులైయున్నారు గనుక (1పేతురు 2:23). యేసు బంధింపబడినప్పుడు, ఆయన దానిని ప్రతి ఘటించలేదు.[18] - కార్యగ్రంథంలో, అపొస్తలులు ఎప్పుడు బంధింపబడినా, వారు దాని నెన్నడు ప్రతిఘటించలేదు. చెరసాలలో వారిని ఎలా ఉపయోగించు కొనగలరో, అలాగే దేవుడు వారిని చెరసాల వెలుపల కూడా వినియోగించుకోగలడు.

## ఒత్తిడి (5:27-28)

బంధించినవారు గదులయొద్దకు చేరుకున్నారు. ''వారిని తీసికొనివచ్చి సభలో

నిలువబెట్టగా'' (27 వ.), అపొస్తలులు ఎవరికి కనబడకుండా ఎలా తప్పించుకొని పోయారు? వగైరా ప్రశ్నలను ఆ సభవారు వారిని అడిగియుండవచ్చు. కాని ఏ ప్రశ్నా వారినడిగినట్టు లేదు. సమాధానం సభవారు తెలిసికొనడానికి యిష్టపడలేదేమో. వారు అనుమానించియుండవచ్చు కాని, వారి అనుమానాన్ని స్థిరపరచుకొనడం వారికి యిష్టంలేకపోయి ఉండవచ్చు.

దానికంతటికి బదులు, పేతురు యోహానుల కిచ్చిన శాసనాన్ని వారు మీరినందుకు ఒక కోపోద్రేకియైన యాజకుడు అపొస్తలులను చూచి:

> -''మీరు ఈ నామమునుబట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింపలేదా? ఇదిగో మీరు యెరూషలేమును మీ బోధతో నింపి, యీ మనుష్యుని రక్తము మామీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారని చెప్పిరి'' (27b-28).

రెండు నేరాలు వారిమీద మోపబడ్డాయి:

1. యేసు నామమును బట్టి వారికను బోధింపకూడదని సభవారు ఖండితంగా ఆజ్ఞాపించినా, అపొస్తలులు తమ బోధతో నింపారు! యేసు నామము ప్రతివారి నాలుకమీద ఉంది. సభవారికి యేసు నామం వెక్కసమయ్యింది! అపొస్తలులకు అది ఎంతటి గొప్ప అభినందన! సంఘ అభివృద్ధికి అది బహు గొప్ప ''రహస్యం'' ఎక్కువగా విత్తితే, ఎక్కువగా పంటకోయడం జరుగుతుంది! ఈ లోకమంతటిని యేసు బోధతో నింపామని మన విషయమై చెప్పబడాలని నేనెంతో ఎక్కువగా కోరతాను … లేక, మన దేశం … లేక, మన రాష్ట్రం … లేక మన పట్టణం!

2. రెండవ నేరమేమంటే - యేసుయొక్క మరణానికి సభవారే బాధ్యులని అపొస్తలులు చెప్ప ప్రయత్నించినట్లు వారన్నారు: ''ఈ మనుష్యుని రక్తము మామీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారని చెప్పిరి.'' ''ఈ నీతిమంతుని రక్తమునుగూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని'' పిలాతు అన్నాడు. అందుకు వారు - ''వాని రక్తము మామీదను మా పిల్లల మీదను ఉండునుగాక'' అని కేకలు వేశారు (మత్తయి 27:24-25). కాని వారి మాటలను వారిపట్ల అపొస్తలులు నిలిపినప్పుడు మాత్రం, వారు అభ్యంతరపడ్డారు![19]

ప్రధానయాజకుడు-ప్రభువైన యేసు నామాన్ని ఉచ్చరించడానికి యిష్టపడనంతగా ఆయనను ద్వేషించినట్టున్నాడు, గమనించు: -''మీరు ఈ నామమునుబట్టి బోధింప కూడదని మేము మీకు ఖండితంగా ఆజ్ఞాపించలేదా? … ఈ మనుష్యుని రక్తము మామీదికి తేవలెనని ఉద్దేశించుచున్నారు'' - అని అన్నాడు.

## ప్రాధాన్యతలు (5:29)

వారు మరొకసారి అపొస్తలుల మీదికి వత్తిడి తెచ్చారు-నమ్మలేనంత ఒత్తిడి! వారు బలంగా నిలబడిపోతారో? లేక లోబడే పోతారో?

అందుకు పేతురును అపొస్తలులును - మనుష్యులకు కాదు దేవునికే లోబడవలెను గదా. మీరు మ్రానున వ్రేలాడవేసి[20] సంహరించిన యేసును[21] మన పితరుల దేవుడు లేపెను. ఇశ్రాయేలీయులకు[22] మారుమనస్సును పాపక్షమాపణయు దయచేయుటకు దేవుడా యనను[23] అధిపతినిగాను రక్షకునిగాను తన దక్షిణహస్త బలముచేత హెచ్చించియున్నాడు. మేమును, దేవుడు తనకు[24] విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమైయున్నామని చెప్పిరి (29-32వచ.).

వారు మోపిన ఆరెండు నేరాల విషయంలో అపొస్తలులు దోషులమని ఒప్పు కొంటున్నారు: అవును, యేసునుగూర్చి వారు సాక్ష్యమిచ్చింది నిజమే. సభవారు యేసును చంపినట్టు అపొస్తలులు అన్నది కూడా నిజమే. వాస్తవానికి ఆ సంగతిని సభవారితో చెప్పడానికి వారు వెనుకాడలేదు. ''మీరు మ్రానున వ్రేలాడవేసి (సిలువవేసి) సంహరించిన యేసును ...'' అని వారన్నారు.

వారంత నిర్భయంగా ఎందుకు మాట్లాడారు? ఎందుకంటే- ఆత్మ సంబంధమైన కొన్ని ప్రాధాన్యతలను వారు స్థాపించారు. మొదటి తీర్పు సమయంలోనే, పేతురు యోహానులు వారి ప్రాధాన్యతలను యిలా తెలియజేశారు: ''దేవుని మాట వినుటకంటే మీమాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి'' (4:19). ఇప్పుడు, పేతురును తక్కినవారును - ''మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా?'' అని అన్నారు (5:29).

## ప్రసంగించడం (5:30-32)

యేసుయొక్క మరణం, సమాధి, పునరుత్థానాలతో కూడిన ఒక చిన్నప్రసంగాన్ని వారు చేశారు. ఈ సమాచారానికి వారును, (అద్భుతాలు చేయునట్లు తమ్మును బల పరచిన) పరిశుద్ధాత్మయు సాక్షులమని చెప్పి, ముగించారు! ఈ ప్రసంగం ఇంగ్లీషులో 68పదాలతో కూడియుంది,[25] అయితే ఆ కొద్దిమాటలు సభవారికి వెర్రెక్కించి నట్లున్నాయి: ఇశ్రాయేలీయులు మారుమనస్సుపొంది పాపక్షమాపణ పొందనవసర ముంది - అని సూచించడానికిగాను, ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణను దయచేయుటకు (దేవుడు యేసును హెచ్చించెను) అని వారన్నారు. దేవుడు తనకు విధేయులైన వారికి పరిశుద్ధాత్మ ననుగ్రహించెననడంలో, - సభవారు దేవునికి విధేయులు కాలేదు గనుక వారికి పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడలేదని సూచింపబడింది.[26] వీట న్నిటికంటే వారికి బహుకోపం రేపేదేమంటే - ''యేసు **Soter**, రక్షకుడని సూచిం చేది!''[27] ''రక్షకుడు'' అనే మాటకు సభవారు పరిచయస్తులే-వైద్యుడు ప్రాణాలను కాపాడినట్లు, లేదా తాత్వికులు సమస్యలను పరిష్కరించినట్లు, లేదా ఏలికలు దేశాలను కాపాడినట్లు. అయితే యేసు ఒక్కడే వారి ఆత్మలకు రక్షకుడన్న భావన- వారికి బహు అవమానకరమయ్యింది!

పేతురుయొక్క తొలి సువార్త ప్రసంగాన్ని విన్న తరువాత,[28] యూదులైన శ్రోతలు

''హృదయాల్లో పొడవబడ్డారు'' (2:37). ఇప్పుడు పేతురును తక్కిన అపొస్తలులును సన్‌హెడ్రిన్ వారికి ప్రకటించగా, ''హృదయమందు నరకబడినవారై'' అని వ్రాయబడి యుంది (33 వ.), ఆంగ్లంలో అవి ఒకదానికొకటి సాటిగా ఉన్నట్టు కన్పిస్తాయి కాని, అవి సాటివికావు. అపొ. 2లో యూదులు దేవుని యెదుట తమ దోషాన్ని గుర్తించారు; అపొ. 5లో, సభవారు కోపంతో మండిపడ్డారు. అసలు గ్రీకులో ఉన్న పదానికి భావం, అక్షరార్థంగా-''రంపంతో కోయబడ్డారు'' - అని! పేతురు రంపం తీసికొని తమ హృదయాలను కోసినట్టు బాధపడ్డారు. ఈ మాటలు తిరిగి అపొ. 7లో కన్పిస్తాయి - అది స్తెఫను ఒక కూడికలో ప్రసంగించినప్పటి సందర్భం! 33వ వచనంలో ఆ సభవారు వారిని చంపనాలోచిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఎవరూ జోక్యం పుచ్చుకోకుండ ఉండినట్లయితే, తరువాత స్తెఫనును రాళ్లతో కొట్టి చంపినట్టు సభవారు అపొస్తలులను చంపియుండేవారే. అయినా దేవునికి వేరే ఆలోచనలున్నాయి.[29]

## ఒకడు పరిసయ్యుడు (5:34-39)

అపొస్తలులను బంధించడానికి తలపెట్టిన సద్దూకయ్యులు, బహుగా కలతపరచ బడినవారే (1 వ.). ఆ సభలో ఉన్న పరిసయ్యులు అంతగా పట్టించుకొన్నట్టులేరు. అపొస్తలులను హత్యచేయాలనే భావాన్ని నిలుపుచేయడానికి, దేవుడు పరిసయ్యు నొకని ఉపయోగించుకొన్నారు. ''సమస్త ప్రజలవలన ఘనత నొందినవాడును ధర్మశాస్త్రోప దేశకుడునైన గమలియేలును ఒక పరిసయ్యుడు మహా సభలో లేచి-ఈ మనుష్యులను కొంతసేపు వెలుపల ఉంచుడని ఆజ్ఞాపించి, వారితో ఇట్లనెను'' (34 వ.).

పరిసయ్యులనే వారిని గూర్చి కార్యగ్రంథంలో చదివేది-యిదే మొదటిసారి. లిబరల్ సద్దూకయ్యులకు వ్యతిరేకంగా, పరిసయ్యులు బహు నిష్ఠగలవారు.[30] వీరు జనులను మోషే ధర్మశాస్త్రానికిని, మానవ ఆచారాలకును బద్ధులనుగా చేస్తారు. గనుక వారిని మనం ''లీగలిష్టులు'' ని పిలుస్తాం.[31]

సన్‌హెడ్రిన్‌లో సద్దూకయ్యులు అధిక సంఖ్యాకులుగా ఉన్నా, ప్రాముఖ్యమైన పరిసయ్యులు కొందరు అందులో ఉన్నారు.[32] వారిలో ప్రత్యేకింపబడిన పరిసయ్యుడు గమలియేలు.[33] ఇశ్రాయేలీయులలో గమలియేలు బహుగా గౌరవింపబడిన ఉపాధ్యాయుడు. అతడు మరణించిన తరువాత, ''మా ఉపాధ్యాయుడు గమలియేలు మరణించగా, ధర్మశాస్త్రానికి అంత గొప్ప గౌరవంలేదని; పవిత్రత, కోర్కె నణచు కొనడం అనేవి తనతోనే అంతరించాయని'' చెప్పబడింది.[34] విచక్షణలేని జనంగా ప్రవర్తించబోయే సభవారి ఆసక్తిని ఆకర్షించి, తన మాటమేరకు అపొస్తలులను వెలుపలికి పంపడంలో- అతని కెట్టి గౌరవం యివ్వబడిందో తెలుస్తుంది.

ఆ ఉద్రిక్తతను సద్దణిగించడానికిగాను, గమలియేలు యొక్క మొదటి మెట్టు అపొస్తులులను వెలుపలికి పంపించడం. రెండవ మెట్టు-సభవారితో మంతనాలు జరిగించడం:[35]

> ఇశ్రాయేలీయులారా, యీ మనుష్యుల విషయమై మీరేమి చేయబోవు చున్నారో జాగ్రత్త సుమండి. ఈ దినములకు మునుపు[36] థూదాలేచి తానొక గొప్పవాడని చెప్పు కొనెను;[37] ఇంచుమించు నన్నూరుమంది మనుష్యులు వానితో కలిసికొనిరి, వాడు చంప బడెను, వానికి లోబడిన వారందరును చెదరి వ్యర్థులైరి. వానికి తరువాత జనసంఖ్య దినములలో గలిలయవాడైన యూదా[38] అను ఒకడు వచ్చి, ప్రజలను తనతోకూడా తిరుగుబాటు చేయ ప్రేరేపించెను; వాడుకూడా నశించెను, వానికి లోబడిన వారందరు చెదరిపోయిరి. కాబట్టి నేను మీతో చెప్పున దేమనగా-ఈ మనుష్యుల జోలికిపోక వారిని విడిచిపెట్టుడి. ఈ ఆలోచనయైనను ఈ కార్యమైనను మనుష్యులవలన కలిగినదాయెనా అది వ్యర్థమగును. దేవునివలన కలిగినదాయెనా మీరు వారిని వ్యర్థపర్చలేరు: మీరొకవేళ దేవునితో పోరాడువారగుదురు సుమీ (35-39వచ.).

గమలియేలు తన మాటలను ''జాగ్రత్త సుమండి'' అంటూ ప్రారంభించాడు. ''ఆగి, మీరేమి చేస్తున్నారో ఆలోచించండి'' నాశనానికి ఆతురతగా జోగిపోయే వారిని, రాబోయే పరియవసానాన్ని గూర్చి ఆలోచించేలా నెమ్మది పరచగలిగితే నిజంగా వారికి సహాయం చేసేవారమై యుంటాం. గమలియేలు సభవారికి యిచ్చిన సలహా: ''వారి (అపొస్తలుల) జోలికి పోకుడి'' - అనేదే అతడు చెప్పిన ఆలోచన ఏమంటే - క్రైస్తవ్యం అనేది మనుష్యులవలన కలిగినదాయెనా, సభ - వారిని వ్యతిరేకించనవసరం లేదు. అది ప్రకృతి సిద్ధమైనచావే చస్తుంది. తన సలహాను బల పరచేలా సభలోనివారికి ఎరుకైన రెండు ఉదాహరణలను అతడిచ్చాడు. దానికి వేరుగా, క్రైస్తవ్యమనేది దేవునివలన కలిగిన దాయెనా, దానిని వ్యతిరేకించినందువలన ప్రయోజనంలేదు. వారు వ్యతిరే కించినా సరే, అది మాత్రం విజయవంతంగానే కొనసాగుతుంది. పైగా, వారు దేవునికి విరోధంగా పోరాడిన వారి లెక్క క్రిందికి వస్తారు. గనుక ''ఈ మనుష్యుల జోలికి పోక, వారిని విడిచిపెట్టుడి'' అని ముగించాడు.

క్రైస్తవ్యం జయించడం, సభవారు దేవునికి విరోధంగా పోరాడుతున్నట్టు కను గోటం - క్రొత్త మతమేదైనా తల ఎత్తితే, దానిపట్ల ఎలాటి వైఖరిని అనుసరించాలో సూచించినట్టున్న గమలియేలును పొగడాలనే శోధన (అతని మాటలు వినేవారికి) కలుగుతుంది. అయినా గమలియేలుయొక్క సందేశం దైవప్రేరేపితమయ్యింది కాదు.[39] గనుక లూకా అతని మాటలను దాఖలు చేయడంలో తప్పును ఎలా దిద్దాలో చూప డానికి మనకు మాదిరిగా యివ్వలేదు. అక్కడ ఏమి జరిగిందో కేవలం తెలిపాడు. గమలియేలు సలహానుగూర్చి John Lange యిలా తెలిపాడు:

I. అవివేకం:

A. కేవలం ఏది జయించింది, ఏది[40] విఫలమయ్యిందనే దానిమీదనే

తీర్పు తీర్చడమనేది-

B. నిర్ణయం వెంటనే[41]చేసే దానికి బదులు దాన్ని దూరంగా నెట్టి వేయడానికి సాకు చెప్పడం

II. అవివేకం:

A. ఇతరులకు తీర్పు చేయడంలో అణకువ కలిగించడం-లేదా

B. తీర్పు విషయంలో మనకు భిన్నమైన అభిప్రాయం గలవారి యెడల సాధువైన వైఖరికి నడిపించడం[42]

(మెగ్గార్వే) J. W. McGarvey యిలా సూచించాడు: బలత్కారంతో ఈ ఉద్యమాన్ని అణచాలా? లేదా అనే దృక్పథంలో అతని సలహా తప్పక యుక్తమైనదే.[43] ఒకరు తప్పు బోధించినప్పుడు, ఆ తప్పును అణచడానికి బలత్కారాన్ని ప్రయోగించ డాన్ని దేవుడు యిష్టపడరు. సత్యంతో తప్పును ఎదిరించాలని దేవుడు కోరతారు.

మత సంబంధమైన పరిస్థితులన్నిటికి వర్తించేలా గమలియేలు యొక్క మాటలను సిఫారసు చేయనప్పుడు, లూకా అతని మాటలను ఎందుకు దాఖలు చేశాడు? ప్రాథమికంగా, ఒక ప్రఖ్యాతిగాంచిన ఉపదేశకుని, అపొస్తలులయొక్క జీవితాలను భద్రపరచడానికి దేవుడు ఎలా వాడుకొన్నారో చూపడానికి అతడు గమలియేలు మాట లను దాఖలుచేశాడు. రెండవదిగా, సహృదయంతో ఆలోచించేవారికి క్రైస్తవ్యం సమాజా నికి ఎలాటి హానిచేసేదికాదని అతని మాటలను లూకా దాఖలు చేశాడు.

తన సొంత సలహాను గమలియేలే వినగలిగియున్నట్టయితే, తాను క్రైస్తవుడ య్యేవాడే - ఎందుకంటే, క్రైస్తవ్యం విజయవంతంగా కొనసాగింది; అది ''దేవునివలన కలిగినది'' నడానికి చాలినంత రుజువుంది. మనకు తెలిసినంతవరకు అతడు క్రైస్తవుడు కాలేదు,[44] అయితే అతడు అపొస్తలుల జీవితాలు భద్రపరచబడడానికి సాధన మయ్యాడు. ఇతరుల జీవితాల్లో అవి ఫలించునట్లు అతడు విత్తనాలు జల్లియుండవచ్చు.[45] అతని మాటలు వినడానికి, తన విద్యార్థియు, తార్సువాడునైన సౌలు (22:3), అక్కడ ఉండే అవకాశం ఉంది.

## హింస (5:40)

గమలియేలు మాట్లాడి ముగించిన తరువాత, 4వ వచనం-సభవారు అతని సలహాను పాటించినట్టు తెలుపుతుంది. అపొస్తలులను అక్కడికక్కడే చంపకుండు నంతవరకు సభవారు అతని సలహాను అంగీకరించారు. గమలియేలు మాట్లాడిన తరువాత - గొప్ప తర్జన భర్జన జరిగినట్టు నేను ఊహిస్తున్నాను. ''వారిని మనం చంపకపోతే, యిక మనమేమిచేద్దాం?'' కడాపటికి, ఒకడు యిలా సలహా యిచ్చాడు: వారిని బాగాకొట్టి, మేము దీన్ని తేలిగ్గా ఆలోచించడంలేదని చూపుదాం. కావల

సిందంతా యింతే అయ్యుండవచ్చు!

''... అపొస్తలులను పిలిపించి కొట్టించి - యేసు నామమునుబట్టి బోధింప కూడదని ఆజ్ఞాపించి వారిని విడుదలచేసిరి'' (40b వ.). కొరడాలతో కొట్టించడం అంత చిన్న శిక్షయేమీకాదు. అలా కొట్టబడిన కొందరు జీవితమంతా (వికలాంగులుగా) అశక్తులుగా చేయబడ్డారు; కొందరు కొరడా దెబ్బలతోనే చచ్చినవారున్నారు. అయితే అందరిమీద భౌతికంగాగాని, మానసికంగాగాని, ఆ మచ్చలు అలాగే నిలిచి పోయాయ్. కొరడాను తయారుచేయడానికి తోలు వారులు ఒక పిడికి బిగింపబడి ఉంటాయి. ఆ వారు చివరికొనకు చిన్న ఎముక ముక్కలు గాని, లోహపు ముక్కలు గాని కట్టబడి ఉంటాయి. నైపుణ్యంగా కొరడాను ఉపయోగించగలిగినవాడైతే, ప్రతి దెబ్బతో వీపుమీద గాయాలు పడేలా కొట్టగలడు. ధర్మశాస్త్రం 40 దెబ్బలవరకు అనుమతిని యిచ్చింది.[46] మామూలుగా కొట్టేది 39మాత్రమే.[47] వెలుపల లోపల ఉన్న దుస్తులన్నీ ఊడ తీస్తారు లేక చింపివేస్తారు- వీపు కనబడేలా! దెబ్బలు తినేవాడి చేతులు ఒక గుంజకు కట్టివేస్తారు. ఒకడు కొడుతూ ఉంటాడు, మరొకడు దెబ్బలను లెక్కిస్తూ ఉంటాడు. ఈ సందర్భంలో, పండ్రెండు మంది కొట్టబడ్డారు-మొత్తం కలిసి దాదాపు 500దెబ్బలు!

అలాటి క్రూరమైనపని '''ముగింపబడిన తరువాత, ఆ సభవారు యేసు నామమునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి (ముందు యిచ్చిన ఆజ్ఞను క్రొత్తదిగా చేసి) వారిని విడుదల చేసిరి'' (40c వ). పన్నెండు మందిని కొట్టిన ఆ క్రూరులైన మనుష్యులు గదుల్లోనుండి బయటికి వచ్చిన తరువాత, ఆ కూడికలోని అనేకులు- ''ఇదే ఆఖరిది'' అని అనుకొనియుండవచ్చు!

## ఆనందం (5:41)

మరొకసారి క్రైస్తవ్యం కొనసాగడమో ఆగిపోవడమో అనే పరిస్థితికి వచ్చి చేరుకుంది. (దేవుని రాజ్యపు) విత్తనం దేవుని వాక్యం గనుక, మొరటి దెబ్బలు సువార్త ప్రకటనను ఆపివేయగలిగియున్నట్టయితే, సంఘం యొక్క ఉనికి త్వరలోనే అంతరించియుండేదే (లూకా 8:11). అపొస్తలులు మనలో కొందరి వంటివారై యుంటే, తరువాత వచనంలో ''గనుక సభ యెదటనుండి ఏడ్చుకొంటూ, వారు తమ మార్గమున వెళ్లారు!'' లేదా, ''యేసును వెంబడించడం కష్టతరం గనుక, సభ యెదుటనుండి, పిర్యాదు చేసికొంటూ తమ మార్గమున వెళ్లారు'' అని వ్రాయబడి యుండేదే!

దానికి బదులు 41వ వచనంలో యిలా వ్రాయబడియుంది: ''ఆ నామముకొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహా సభ యెదుటనుండి వెళ్లిపోయి''రి. J. W. McGarvey యిలా రాశాడు:

> ఈలాటి మనుష్యులచేత యిలాటి గ్రంథంలో అది వ్రాయబడకయుంటే, ''వారు విడుదల పొందిన తరువాత ఆ నామముకొరకు అవమానము నొందుటకు పాత్రులని యెంచబడినందుకు వారు సంతోషించుచు మహా సభ యెదుటనుండి వెళ్లిపోయిరనే'' సంగతి నమ్మవీలులేకుండేదే. ఆ సంగతి అలా ఉండగా, ప్రత్యేకించి, కొరడాలతో కొట్టబడిన వారి తొలి అనుభవం యిదేనని ఆలోచించినప్పుడు, వారు చేసినట్టు చెప్పబడ్డ అద్భుతా లన్నిటికంటెను, ఈ వాస్తవం ఎక్కువ ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.[48]

''పాత్రులని ఎంచబడిరి'' అనే ప్రయోగాన్ని ''అవమానంచేత ఘనతనొందారని'' Amplified Bible వివరిస్తుంది. వారు పొందింది- ఆ పండ్రెండు మందికి వింతగా ఉండి యుండేదికాదు. ఎందుకంటే- వారు అలా కొట్టబడతారని ప్రభువు ముందుగానే వారిని హెచ్చరించారు (మత్తయి 10:17; మార్కు 13;9). పైగా కొండమీద ప్రసంగంలో ఆయన వారియెదుట ఈ సవ్వాలునుంచారు:

> నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్ముని నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి (మత్తయి 5:10-12).

హింసింపబడుతున్నప్పుడు ఆనందించడమనేది - నేర్చుకొనవలసిన పాఠాలలో అతికష్టమైనది. ఎవడైనా కొడితే, తిరిగికొట్టే స్వభావంగల పేతురునకు యిది మరి కష్టతరమైన పాఠమైయుంటుంది (మత్తయి 26:51). ప్రభువుయొక్క మధురమైన ప్రభావంద్వారా, పేతురు ఈ పాఠాన్ని నేర్చుకో గలిగాడు. వారి విశ్వాసమును బట్టి శ్రమానుభవంలో ఉన్నవారికి తరువాత కాలంలో పేతురు యిలా వ్రాశాడు:

> ప్రియులారా, మిమ్ముని శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహా శ్రమలనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడునప్పుడు మీరు మహానందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి...ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను (1పేతురు 4:12-16).[49]

క్రైస్తవులైనందుకు శ్రమపడడం అనేది నేను ఎరుగగలిగిన దానికంటె మీలో ఎక్కువ మందికి తెలుసు. నేను బోధింపకూడదని పౌర అధికారులవలన నేనెన్నడు నిర్బంధింప బడలేదు. నా జీవితంగాని, జీవనంగాని నా విశ్వాసాన్నిబట్టి భయపెట్టబడలేదు అయినా, నేర్చుకొనడానికి యిక్కడ పాఠాలున్నాయి - మతస్వాతంత్ర్యం కలిగియున్న స్థలాల్లో జీవించే వారికి కూడా. (అది ఏరూపంగా వస్తుందో చెప్పలేకపోయినా) ''క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింసపొందుదురు'' అని పరిశుద్ధాత్మయే సూచించారు. శ్రమ ఎలాటిది అనే దానితో నిమిత్తం లేకుండ, ''ఆయన నామం నిమిత్తం అవమానము నొందుటకు

పాత్రులుగా'' ఎంచుకొని, ఆనందించిన అపొస్తలులవలె మనము కూడా ఉండ నేర్చుకోవాలి.

## విడువకచేయు (5:42)

అధికారులు తిరిగి వారి చట్టాన్ని శాసించారు: ''యేసు నామమున యికనెన్నడు మాట్లాడకూడ'' దట! మనుష్యుల మాటలు వినుటకంటె, దేవుని మాటకు అపొస్తలులు విధేయత చూప తిరిగి పూనుకొన్నారు: ''ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి'' (42 వ.) . చిత్రహింస ఉపదేశింపకుండ వారిని నిలిపివేయలేదు; బాధ బోధింపకుండ వారిని ఆటంకపరచలేదు; సభవారి మాటలు సాక్ష్యమివ్వకుండ వారిని మాన్పించలేదు.

32 వవచనంలోని ''ఉపదేశమనేది'' ఉపదేశానికి ఉపయోగించే మామూలు గ్రీకు పదంనుండి వచ్చింది.[50] అయితే ''ప్రకటించుట'' అనేది ''సువార్త'' అనే దానికి మూలమైన క్రియాపదంనుండి వచ్చింది[51] అంటే, అక్షరార్థంగా, వారు సువార్త ప్రకటనను మానక చేస్తున్నారన్నమాట! The New Century Versionలో ''వారు యేసుక్రీస్తును గూర్చిన శుభవార్త చెప్పుటను … కొనసాగించిరి'' - బహిరంగంగా (దేవాలయంలోను), రహస్యంగా (యింటింటను) వారు యేసును గూర్చిన సంతోషకరమైన సువర్తమానాన్ని తెలియజేస్తునే ఉన్నారు.[52]

## ముగింపు

నరుడు వద్దన్నా, కద్దన్నా దేవునికే లోబడియుండాలనే సవ్వాలును తరువాత పాఠంలో కూడ కొనసాగించబోతాం. ప్రస్తుతానికి మాత్రం, పరిస్థితులు ఏమైయున్నా, పరిణామాలు లేక ఫలితాలు ఏమి కానున్నా, ''మనుష్యులకు కాక దేవునికే భయ పడాలని'' తీర్మానించుకొందాం.

## దృశ్య సాధనాల సూచనలు

ఈ పాఠంలో, అపొస్తలులు మొదట చెరసాలలో వేయబడి, ఆ తరువాత కొట్టబడడంతో, క్రైస్తవులపై హింసాకాండ అధికమయ్యింది. సరియైన దృక్పథం గలవారికి హింస ఎలా మేలుచేస్తుందో మాట్లాడి, ''ఆసక్తిని పొందవచ్చు''

ఇనుము లేక ఉక్కుతో చేయబడిన- గుర్రపునాడా, మేకులు, పదునైన కత్తి, లేక సూదులు (లేక వాటి పటాలు) చూపడంతో మొదలుపెట్టవచ్చు. అవి అగ్నికి ఆహుతి చేయబడితే మిగిలిపోయే వాటి విలువ ఏమైయుంటుందో తెలియజేయి,

(ఈ పాఠంలో, హింసపొందిన వారిలో ఒకడైన) పేతురు, అటు తరువాత, ''మీకు కలుగుచున్న అగ్నివంటి మహా శ్రమలు'' అని మాట్లాడాడు (1 పేతురు 4:12). సద్వినియోగం చేసికొన్నట్టయితే, శ్రమలు శోధనలు మనలను అభివృద్ధిచేసి బలపరచ గలవు. (ఈ పాఠంలోని అపొస్తలుల స్వభావాన్ని గమనించు)! ప్రశ్నేమంటే- ''శ్రమలలో మన ప్రతిచర్య ఎలాగుంది?''

## ప్రసంగ సూచనలు

నవంబరు 1986 *Preacher's Periodicals* (నేటి *Truth for Today*లో) Nick Hamilton- అపొ. 5:12-42 మీద - ''మనుష్యులకు కాక దేవునికే భయపడాలి'' అనే ప్రసంగం ఒకటి చేశాడు. తన ముఖ్యాంశాలకు నాల్గు ''C'' లను ఉపయోగించాడు.

1. The Disciples' Charge (12-21 వచ.); 2. The Disciples' Choice (21-32 వచ.); 3. The Disciples' Contentment (33-41 వచ.); 4. The Disciples' Commitment (42 వచ.).

*The Bible Expository Commentary*, Vol. 1లో అపొ. 5:17-42ల మీద - ''Truth and Consequences'' అనే పాఠాన్ని Warren Wiersbe వ్రాశాడు. వివిధమైన వ్యక్తులు సత్యంపట్ల తమవైఖరిని ఎలా ప్రదర్శించారో అందులో ఉన్న ప్రధానాంశాలుగా యిలా తెలియ జేయబడ్డాయి:

1. Attacking the Truth (సభవారు)(17-28 వచ.); 2. Affirming the Truth (అపొస్తలులు) (29-32 వచ.); 3. Avoiding the Truth (గమలియేలు) (33-39 వచ.); 4. Announcing the Truth (సంఘం) (40-42 వచ.).

---

సూచనలు

[1] లూకా తన కార్యగ్రంథంలో-చెప్పదలచుకొన్న ఒక ఉద్దేశాన్ని మనం శ్రద్ధగా గమనించగలిగితే, పురజన సంబంధమైన తొందరలు క్రైస్తవులవలన కలిగినవి కాక, యూదులవలన కలిగినవేనని గమనించగలం. [2] గృహమనేది దేవుడు నరుని క్షేమంకొరకు నియమించారు, అంటే, ప్రతిగృహం దేవుడు కోరిన గృహంగా ఉందని దాని అర్థం కాదు. [3] పన్నులు ఖర్చుపెట్టే విషయంలో మనం సమ్మతించకపోతే, పన్నులు కట్టనవసరంలేదని కొందరన్నారు. రోమా ప్రభుత్వ పద్ధతుల్లో ప్రతిదానితో క్రైస్తవులెవ్వరూ ఏకీభవించేవారు కారు. అయినా, రోమా ప్రభుత్వానికి పన్నులు చెల్లించమని- ప్రభువు, పౌలులు తెలియజేశారు. మనం పన్నులు చెల్లిస్తున్నామో లేదో అనేదానికి మనం దేవునికి లెక్క చెప్పవలసి యుంటుంది. ప్రభుత్వ నాయకులు ఆ డబ్బును ఎలా వాడుతున్నారనే విషయంలో వారు లెక్క చెప్పవలసి యుంటుంది. [4] ఉదాహరణకు, NIV 1 పేతురు 2:17ను యిలా తర్జుమాచేస్తుంది: ''ప్రతి వానిని తగినట్టు గౌరవించు: విశ్వాసులైన సహోదరత్వాన్ని ప్రేమించు; దేవునికి భయపడుడి; రాజును సన్మానించుడి''. తగిన మర్యాదను కనుపరచుడి; సన్మానించుడి అనేవి ఒకే గ్రీకు మూలంనుండి వచ్చాయి. [5] ఈ భావం సూచింపబడింది (42 వ.).

[6]దయ్యములు పట్టినవారిని గూర్చి ఈ రచనలో ప్రస్తావించినది- యిది తొలిసారి. శరీర అస్వస్థతను దయ్యాలు పట్టిన వారిక్రింద కట్టినట్టు లిబరల్ స్కాలర్స్ అంటారు. వైద్యుడైన లూకా అయితే శరీర సంబంధమైన వ్యాధికిని, ''అపవిత్రాత్మలచేత పీడింపబడిన వారినికి'' మధ్య వ్యత్యాసాన్ని చూపాడు. తరువాత ''దయ్యములు'' అనే అంశం మీదనున్న వ్యాసాన్ని చూడు. [7]తిరిగి పేతురుయొక్క ప్రాధాన్యత నొక్కి చెప్పబడింది. జనసమూహాలు, యితర అపొస్తలుల నీడను గూర్చి అలా భావించారో లేదో లూకా చెప్పలేదు. [8]నీడల విషయమై ఆ దినాల్లో జనులకు పలురకాలైన మూఢనమ్మకాలు ఉండేయి.[9]ఇతడు కయిప అయ్యుండవచ్చు. ప్రధానయాజకుడుగా పని చేస్తుండేవాడు, సభకు (సన్హెడ్రిన్‌కు) అధ్యక్షుడుగా ఉంటాడు. [10]''తెగ'' అనేది ***Hairesis*** అనే పదంనుండి వచ్చింది- దీనినుండి ''బిన్నమతం'' అనే భావన వచ్చింది. దీనికి బహువచనం-''కక్షలోని చీలికలు'' లేక ''భిన్నాభిప్రాయములు'' అని తర్జుమాచేయబడింది (1కొరింథీ. 11:19; గలతీ. 5:20) (Heresies in the KJV). ఈ పదం పరిసయ్యులకు కూడా వర్తిస్తుంది (అపో. 15:5; 26:5); ఇది క్రైస్తవులకు తప్పుగా వర్తింపజేయబడింది (అపో. 24:5; 28:22).

[11]సన్హెడ్రిన్ ప్రధానంగా సద్దూకయ్యులతో కూడియుంది. [12]వారు ప్రభువైన యేసుయొక్క కీర్తినిగూర్చి కూడా మత్సరపడియున్నారు (మత్తయి 27:18; మార్కు 15:10). [13]''దూత'' అనే పదం-''వర్తమానికుడు'' అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి తర్జుమాచేయబడింది - ఈ వర్తమానికుడు-నరులకు సంబంధించినవాడు కావచ్చు; దైవీక వర్తమానికుడు కావచ్చు. అందువలన (అద్భుతాలను అంగీకరించనవారు) క్రైస్తవుల పనితో సమ్మతించే ఒక నరుడు ఆ చెరసాలను తెరిచినట్టు చెప్పుతారు. అయితే అపొస్తలుల విడుదలకు సంబంధించిన పరిస్థితులన్నీ, అపో. 12వ అధ్యాయంలో ఉన్న సంఘటనవలె-దైవీక వర్తమానికుడే ఈ పనిని చేసినట్టు సూచిస్తాయి. ''ఈ పదం ఆత్మసంబంధమైన దేవుని వర్తమానికుని సూచించడానికి క్రొత్త నిబంధనలో బహు సాధారణంగా వినియోగింపబడిందని'' చెప్పబడింది (F. F. Bruce, *The Book of Acts*, the New International Commentary on the New Testament, rev. ed. [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988], 110. నేను ఎరిగిన ప్రతి తర్జుమా ఈ పదాన్ని-''దేవదూత'' అని తర్జుమా చేసింది. [14]సువార్త ప్రకటనయొక్క భారం ప్రాథమికంగా, అపొస్తులుల భుజాలమీద ఉన్నట్టు కన్పిస్తుంది. వారు చేయకపోతే- అది జరుగదు. పరిస్థితి త్వరలోనే మార్చబడనైయుంది (అపో. 6:8-10; 8:1, 4-5). [15]సన్హెడ్రిన్ను ''సెనెట్'' అనడంలో, రోమా అధికారియైన థెయొఫిలాకు (1:1) ఆ సభ ఎట్టిదో ఎరుకచేయ నుద్దేశించి లూకా అలా ప్రయోగించియుండవచ్చు. [16]వీరు రోమా సైనికులుకాదు; యూదులలో ఉన్న దేవాలయపు కావలివారు. [17]ప్రజలకు భయపడక యుండినట్టయితే ఆ బంట్రౌతులు అపొస్తలులను ఏమి చేసేవారో, అపో. 21:30-36చూడు. [18]పేతురు ప్రతిఘటించ బూనినప్పుడు, ప్రభువైన యేసు అతని గద్దించారు (cf లూకా 22:50-51; యోహాను 18:10-11). నిస్సందేహంగా, పేతురు పాఠం నేర్చుకున్నట్టున్నాడు.[19] వారి ఉద్యోగ సంబంధమైన పరిస్థితిని బట్టి వాస్తవానికి క్రీస్తును సిలువకు మేకులతో కొట్టినవారు రోమీయులేనన్నట్టు వారి భావన గోచరిస్తుంది. [20]''యేసును లేపెను''- అనే ప్రయోగం (క్రొత్త రాజును లేపినట్టు) దేవుడు యేసును ప్రాధాన్యతకు తెచ్చెను అనే భావాన్ని సూచింపవచ్చు, లేదా దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను అనే భావంనైనా సూచింపవచ్చు. ఇక్కడ యేసుయొక్క శరీర పునరుత్థానాన్ని సూచిస్తున్నట్టు నేను నమ్ముతున్నాను. ''దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని'' The New Century Version అంటుంది.

[21]ఆది భాషలో ''మ్రాను'' అని ఉంది ''సిలువ'' అని లేదు. (**KJV**ని చూడు). సిలువ మరణాన్ని గూర్చి అది సూచిస్తున్నట్టుంది (గలతీ. 3:13; ద్వితీయో. 21:23ను కోట్ చేస్తుంది). [22]అపో. 3:15లో కూడా అదే మాట కన్పిస్తుంది; అక్కడ నోట్సుచూడు. [23]మారుమనస్సు పొందే ప్రోత్సాహం దేవునివలన కలుగుతుంది (రోమా. 2:4), గనుక మారుమనస్సు అనేది దేవుడనుగ్రహించు వరము, లేక బహుమానమైయుంది. [24]తక్కిన క్రొత్త నిబంధన యంతటివలె, కార్యగ్రంథంలోకూడ, రక్షించు విశ్వాసం విధేయతతో కూడిన విశ్వాసమే (రోమా. 1:5; 16:26; గలతీ 5:6; యాకోబు 2:14-26). [25]ఈ లెక్కలో 29వ వచనంలోని ప్రారంభ పదాలను కలుపలేదు. గ్రీకులో కేవలం 50 పదాలు మాత్రమే ఉన్నాయి. [26]వారు దేవునికి విధేయులైతే, వారుకూడా పరిశుద్ధాత్మను పొందుతారని సూచింపబడింది. వారు బాప్తిస్మం పొందినప్పుడు అది నిజమౌతుంది (గత సంచికలోని అపో. 2:38మీద ఉన్న నోట్సు 41,44వరకు చూడు). అయినా అపొస్తులులు పొందిన కొలతలో వారు పరిశద్ధాత్మను పొందరనుకో; అయితే దేవుని కుమారులుగా తన కుమారుని యొక్క ఆత్మను వారు పొందుతారు (గలతీ. 4:6). [27]''యేసు నామముననే రక్షణ'' అని అపొస్తలులు అనేక విధాలుగా నొక్కి చెప్పారు. అయితే ''రక్షకుడు'' అనే పదం కార్యగ్రంథంలో తొలిగా కనబడేది యిక్కడే. [28]అపో.2లో ప్రసంగం పూర్తిగా ప్రకిటింపబడింది. [29]తరువాత, అపొస్తలుడైన యాకోబు

చంపబడేలా, దేవుడు సమ్మతించారు (అపొ. 12:1-2. ఆ తరువాత కొంతకాలానికి మిగిలిన అపొస్తలుల్లో ఎక్కువ మంది చంపబడేలా, ఆయన అనుమతించారు వారందరు ఈ సమయంలో చంపబడకుండేలా, అపొస్తలుల భుజాలమీద చాల భారం మోపబడింది. [30]పరిసయ్యులు గ్లోసరీలో చూడు.

[31]దర్మశాస్త్రానికి కట్టుబడి జీవించాలనే వారిని లీగలిష్టులని కొందరు పొరపాటుగా అంటారు. ఆ నిర్వచనం ప్రకారమైన ప్రభువైన యేసుకూడా లీగలిష్టైయుండాలి (మత్తయి 7:21-23). దేవుడు ఎక్కడ బంధించలేదో అక్కడ బంధించేవాడు లీగలిష్టు; దేవుడు ఎక్కడ బంధించారో అక్కడ విడిచిపెట్టేవాడు లిబరల్. [32]శాస్త్రులలో ఎక్కువమంది పరిసయ్యులే. శాస్త్రులలో కొందరు ఆ సభలో సభ్యులుగా ఉన్నారు (అపొ. 4:5, 15). [33]ఇతడు గమలియేలుI లేక పెద్ద గమలియేలు. "Rabban" (''మా ఉపాధ్యాయుడు'') అనే బిరుదుపొందాడు. మామూలు ఉపాధ్యాయులను (నా ఉపాధ్యాయుడు) "Rabbi" అని అంటారు. అతనికి ముందు కేవలం ఏడుగురు మాత్రమే ఈ బిరుదు పొందారు. హెల్లెల్ అని దైవభక్తికి ప్రఖ్యాతిగాంచిన తన ధాతయొక్క ఉద్దేశాన్నే ఈ గమలియేలు కలిగియున్నాడు. [34]William Barclay, *The Acts of the Apostles*, The Daily Study Bible Series, rev. ed. Philadelphia, Pa.: Westminster Press, 1976), 49. నుండి కోట్ చేయబడింది. [35]తలుపులు వేయబడిన గదిలో ఏమి జరిగిందో లూకాకు ఎలా తెలుసు? అనేది పండితులను ఆలోచనలో దింపింది. దానికి అవకాశాలు అనే కాలున్నాయి. అయినా, లూకా ప్రేరేపింపబడిన లేఖికుడని జ్ఞాపకం ఉంచుకోవాలి. [36]థూదా అనే వాని తిరుగుబాటు లూకా సూచించిన కాలం తరువాతనే జరిగినట్లు జొసీఫస్ సూచించాడు గనుక థూదా అనే వాని సంఘటన వివాదస్పంగా మారింది. గనుక లూకా, జొసీఫసులు వెవ్వేరు థూదాలను గూర్చి మాట్లాడారని సందేహ వాదులన్నారు. ఒకవేళ వారిద్దరు ఒకే థూదాను గూర్చి మాట్లాడి ఉంటే-జొసీఫస్ కాలాన్ని తప్పుగా చూపియుండవచ్చు. ఏది ఎలాగున్నా, లూకా గమలియేలన్న విషయాన్ని కచ్చితంగా చెప్పాడు. [37]తానొక ప్రవక్తయనిగాని, మెస్సీయా అనిగాని చెప్పుకొనియుండవచ్చు. [44]తరువాత వచ్చిన పారంపర్యంలో గమలియేలు క్రైస్తవుడైనట్టు చెప్పబడింది, కాని దాన్ని బలపరచే రుజువేమీ లేదు. గమలియేలుకు అనేకమైన సద్గుణాలు ఉన్నమాట వాస్తవమేగాని, క్రైస్తవ్యం దగ్గరకు వచ్చేసరికి ఒక మచ్చ ఉన్నట్టు కన్పిస్తుంది. [38]జొసీఫస్ కూడా యూదా యొక్క తిరుగుబాటును గూర్చి తెలిపాడు క్రీ. శ. 6లో యూదయ ప్రాంతానికి రోము క్రొత్త గవర్నరును (అధిపతిని) ఏర్పరచి, పన్నువసూళ్లకు క్రొత్త ఏర్పాట్లు చేసిన దానికి విరుద్ధంగా అతడు తిరుగుబాటు చేసినట్లు జొసిఫస్ అన్నాడు. జనసంఖ్య అని యిక్కడ తెలియజేయబడింది లూకా 2 తరువాత జరిగిన దానిని సూచిస్తుంది. ఈ భావన జొలెతేకు చెందిన వారిమీద తన ప్రభావాన్ని కనుపరచింది. (అపొ. 1:13). [39]గమలియేలు మాటలు యూదుల దైవతత్వ శాస్త్రానికి సరిపోతాయి కాని, క్రైస్తవ నియమానికి సరిపోవు. [40]అంతిమ విజయం సత్యముదే అయినా, ఈ జీవితకాలంలో తప్పే తరచుగా జయించినట్టు కన్పిస్తుంది.

[41]తప్పు విషయంలో ప్రభువుగాని, అపొస్తలులుగాని ''వేచి-చూద్దాం'' అనే స్థితిని తీసికోలేదు (1 యోహాను 4:1). [42]John Peter Lange, *Commentary on Acts*, vol 1 (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1866), 101. [43]J. W. McGarvey, *New Commentary on Acts of Apostles*, Vol 1 (Delight, Ark.: Gospel Light Publishing Co., n. d.). 99. [44]తరువాత వచ్చిన పారంపర్యంలో-గమలియేలు క్రైస్తవుడైనట్టు చెప్పబడింది, కాని దాన్ని బలపరచే రుజువేమీలేదు . గమలియేలుకు అనేకమైన సద్గుణాలు ఉన్న మాట వాస్తవమేగాని, క్రైస్తవ్యం దగ్గరకు వచ్చేసరికి ఒక మచ్చ ఉన్నట్టు కన్పిస్తుంది. [45]పరిసయ్యులలో అనేకులు క్రైస్తవులయ్యారు (అపొ. 15:5; 23:6) (పౌలు) సౌలుతో చేరి. [46]ద్వితీయో. 25:1-3. నేరం దెబ్బలకు పాత్రమయ్యిందని నిర్ణయింపబడినప్పుడు-ఎన్ని దెబ్బలు కొట్టబడాలో న్యాయాధిపతి నిర్ణయిస్తాడు. [47]2 కొరింథీ. 11:24. అలా నిర్ణయింపబడిన దానిలో కొట్టేవాడు ఒకటి తక్కువగానే కొడతాడు. ఎందుకంటే- అతడు ఎన్ని అధికంగా కొట్టాడో, ఆ దెబ్బలన్నీ తిరిగి అతని వీపునే పడవలసియుంటుందని అనేకులు అనుకుంటారు. [48]McGarvey, 101. [49]రోమా. 5:3-5; 2 కొరింథీ. 6:10; ఫిలిప్పీ. 1:29; 1 పేతురు 1:6-9. [50]ఆ పదం Didasko, దీనినుండి "Didactic" అనే పదం వచ్చింది. [51]''సువార్త''ను గ్లోసరీలో చూడు (గత సంచికలో) ప్రసంగించడం అంటే ''ప్రకటించడం'' (అంటే, రాజుయొక్క ప్రకటనలను చాటడం అని అర్థం). [52]42వ వచనాన్ని గుర్తించు. సంఘ అభివృద్ధికి యిది కీలక ''రహస్యం''! ఇలాటి వచనానికి 20:20 చూడు.

# TEACHING and PREACHING HELP